క్లుప్తంగా

పద్మశాలి యువజన సంఘం ఎన్నిక


శ్రీనివాస్

వేలేరు : పద్మశాలి యువజన సంఘం వేలేరు గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు కూరపాటి ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. అధ్యక్షుడిగా కూరపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అమరేందర్, ప్రధాన కార్యదర్శిగా విజయ్, కార్యదర్శిగా రంజిత్, కార్యవర్గ సభ్యులుగా గణేష్, ఒడ్యాల మల్లేష్, విజేందర్, వేణు, రాజు, శ్యామ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. కూరపాటి సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళలకు అండగా సఖి



కాజీపేట అర్బన్: బాధిత మహిళలు, బాలికలకు సఖి వన్‌స్టాప్ సెంటర్ అండగా నిలుస్తోందని సఖి వన్‌స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ వినీల తెలిపారు. హంటర్ రోడ్డులోని రోహిణి నర్సింగ్ కళాశాలలో సఖి వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. గృహహింస, లైంగిక వేధింపులు, అత్యాచారాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలు.. సఖి సెంటర్‌ను సంప్రదించి సత్వర రక్షణ పొందాలని సూచించారు. బాధితులు 181 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. బాధిత మహిళలకు తాత్కాలిక వసతి, వైద్య, న్యాయ, పోలీస్ సహాయం, కౌన్సిలింగ్ సహాయం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చైతన్య, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

చర్మ పరిశ్రమల భూములను పరిరక్షించాలి



హన్మకొండ: చర్మ పరిశ్రమల భూములను పరిరక్షించాలని తెలంగాణ చర్మకారుల పరిశ్రమల భూముల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కూసపాటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కులో సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిడ్ క్యాప్ భూములను ప్రభుత్వం కాపాడాలని సూచించారు. అదే విధంగా సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. సమావేశంలో ఆర్‌పీఐ (బొజ్జ తారకం) రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య, తెలంగాణ చర్మకారుల పరిశ్రమల భూముల పరిరక్షణ సంఘం గడపాక భూమయ్య, ఇటికాల లత, భూమన్న, కూసపాటి శ్రీను, కోర్నేల్, నాగయ్య, ఎం.రాజు, జీ.కుమారస్వామి, జెన్న కొండయ్య, కే.కుమారస్వామి పాల్గొన్నారు.

నరకాసుర వధకు ఏర్పాట్లు చేయండి

వరంగల్ అర్బన్: దీపావళి పండుగ సందర్భంగా జరగనున్న నరకాసుర వధ ఉత్సవాలకు ఎన్నికల కోడ్‌కు లోబడి బల్దియా తరఫున ఏర్పాట్లు చేపట్టనున్నట్లు గ్రేటర్ వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈమేరకు కమిషనర్‌ను నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో బాధ్యులు శుక్రవారం కలిసి వేడుకలకు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు కనుకుంట్ల రవి, ఆవునూరి రామ్మూర్తి, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, మాటేటి శ్యామ్, వంగరి సురేష్, దూడ కొమురెల్లి, కుమారస్వామి, కుడికాల సాంబశివరావు, తవుటం నరసింహ, కొమ్ము రాజు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం

కాశిబుగ్గ: రైల్‌లో నుంచి ప్రమాదవశాత్తు జారిపడి గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన నెక్కొండ – ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్య నెక్కొండ రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం జరిగింది. జీఆర్పీ సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడి వయస్సు 35 – 40 మధ్య ఉంటుందని, మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రి మార్చురీలో భద్రపరినట్లు చెప్పారు. వివరాలకు 94415 57232, 87126 58585 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌కే దివ్యాంగుల మద్దతు

నయీంనగర్: ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే దివ్యాంగుల పూర్తి మద్దతు ఉంటుందని దివ్యాంగుల సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గౌని యాదగిరి తెలిపారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు రూ.4,016 పింఛన్ ఇచ్చి వారి జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో దివ్యాంగుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహబూబ్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ మదార్ పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, రావుల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు వణుకు

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- పార్టీలో పలువురి చేరిక
- గ్రామాల్లో విస్తృత ప్రచారాలు

నడికూడ: బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో చూస్తే ప్రతిపక్షాలకు వణుకు మొదలైందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హనుమకొండలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న బీఆర్ఎస్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గత పాలకుల హయాంలో పరకాల అభివృద్ధికి నోచుకోలేదని, గడిచిన 9 ఏళ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊర రవీందర్‌రావు, ఉపసర్పంచ్ కిన్నెర మణి, మదారం సొసైటీ డైరెక్టర్ సతీష్‌రావు పాల్గొన్నారు.

ధర్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మరోమారు మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి కోరారు. మండలంలోని ధర్మారం, రామకృష్ణపూర్, కంఠాత్మకూరు , నర్సక్కపల్లి గ్రామాల బీఆర్ఎస్ బూత్ కమిటీల కన్వీనర్, కో కన్వీనర్లను శుక్రవారం ఎన్నుకున్నారు. చందా కుమారస్వామి, నందికొండ గణపతిరెడ్డి, జయపాల్‌రెడ్డి, సదానందం, రవీందర్, తిరుపతి రెడ్డి, సాంబశివరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కరుణాకర్, అనిల్‌కుమార్, రఘుపతి, వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.


నడికూడ : బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

ఆత్మకూరు: బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని అక్కంపేటలో ప్రమాదవశాత్తు గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త నూనె మొండయ్యను శుక్రవారం ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగే చౌళ్లపల్లిలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన అదరసాని నరేందర్, పూజారి రాములు, ఈసంపల్లి సాయమ్మ, వలుగుల నర్సయ్య, వెంకటమ్మ, ఐలయ్య, రఘుపతి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ల రవీందర్, మండల ప్రధానకార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, ఎంపీటీసీ భాగ్య, నాయకులు మోరె మహేందర్, రేగుల వీరేశం, గుర్రం వేణు తదితరులు పాల్గొన్నారు.


పరకాల : మాట్లాడుతున్న సోదా రామకృష్ణ

'చల్లా'తోనే అభివృద్ధి సాధ్యం

పరకాల: గత పాలకులు చేయని అభివృద్ధిని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేశారని, నియోజకవర్గ అభివృద్ధి 'చల్లా'తోనే సాధ్యమని బీఆర్ఎస్ పట్టణ సమన్వయ సమితి సభ్యుడు సోదా రామకృష్ణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని 36,37,38,39,40,42,43 పోలింగ్ బూత్ కమిటీల సమావేశం పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘం నాయకులతో ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. 2023 ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల్లో విజయం మనదేనని, ఈసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, నిప్పాని సత్యనారాయణ, వివిధ వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ కమిటీల బాధ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

శాయంపేట : రైతులకు చేయూతనిచ్చే రైతుబంధు సొమ్మును నిలుపుదల చేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి కోరారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రైతు బంధు నిలుపుదల చేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఓట్లు దండుకొని పీఠం ఎక్కే ఆలోచన చేస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట శ్యాంసుందర్‌రెడ్డి, కందగట్ల ప్రకాశ్, పసుల ప్రవీణ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చిట్టిరెడ్డి రాజిరెడ్డి

పార్టీ కార్యాలయాల ఏర్పాటు



కాజీపేట: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. పూర్తి స్థాయిలో రాజకీయ పార్టీల అభ్యర్థుల పేర్లు ఖరారు కానప్పటికీ ఎన్నికల ప్రచారపర్వం ఊపందుకోవడంతో అభ్యర్థులు ఆయా డివిజన్లలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓ వైపు అసమ్మతి వాదులను బుజ్జగిస్తూనే మరోవైపు కార్యకర్తల కోసం కార్యాలయాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే పలువురు తమ పార్టీ ప్రచార కార్యాలయాలను ఏర్పాటు చేసుకోగా, మరికొందరు వాటి ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఖాళీ షట్టర్లలో కార్యాలయాలను ఏర్పాటు చేయటం, అవి అందుబాటులో లేకుంటే ఖాళీ ప్రాంతాల్లో తడకలు, కవర్లతో తాత్కాలిక షెడ్లు తయారు చేస్తున్నారు. ఎలక్షన్ సమీపిస్తుండడంతో అభ్యర్థుల ఇళ్ల వద్ద ఉదయం నుంచే సందడి వాతావరణం నెలకొంటోంది. ప్రచారం అనంతరం కార్యకర్తలు పార్టీ కార్యాలయాల్లో సేద తీరుతున్నారు. కార్యకర్తలకు కావాల్సిన కనీస సౌకర్యాలను అభ్యర్థులు సమకూర్చుతూ ముందుకు సాగుతున్నారు.

సభకు తరలిన నాయకులు

మడికొండ: కాజీపేట మండలం భట్టుపల్లి గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు గ్రేటర్ వరంగల్ పరిధిలోని 46, 64వ డివిజన్ల నుంచి కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వాహన ర్యాలీని కార్పొరేటర్లు మునిగాల సరోజన, ఆవాల రాధికరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్‌కుమార్ గౌడ్, దువ్వ శ్రీకాంత్, గ్రామశాఖ అధ్యక్షులు వెన్నమల్ల రమేష్, వల్లెపు ఉపేందర్, గాండ్ల భిక్షపతి, పల్లపు రాజేందర్, అనిల్, కుమార్ బాబు, కుమార్‌రాజా, దశరథం, బండారి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకులపై దాడి హేయం

వరంగల్: వరంగల్ నగరంలోని జక్కలొద్ది భూపోరాట కేంద్రాన్ని సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సందర్శించడానికి వెళ్లగా పార్టీ నాయకులపై బీఆర్ఎస్ తొత్తులుగా వ్యవహరిస్తున్న రామ సందీప్, కొత్తూరు అనిల్, శ్యామ్, రాకేశ్, పూర్ణచందర్, సతీష్‌తోపాటు మరికొంత మంది నాయకులు దుర్భాషలాడుతూ కొట్టడం చాలా హీనమైన చర్య అని సీపీఎం రాష్ట్ర నాయకుడు జగదీశ్ విమర్శించారు. ఈమేరకు సంఘటన స్థలం వద్ద శుక్రవారం ఆయన మాట్లాడుతూ అమాయకులైన ప్రజలను ప్రలోభాలతో లొంగదీసుకుని భయభ్రాంతులకు గురి చేస్తూ, ప్రజల కోసం పోరాడుతున్న సీపీఎం జిల్లా నాయకుడు మాలోత్‌సాగర్, రంగశాయిపేట ఏరియా నాయకులు ప్రత్యూష, మహమ్మద్, జమీల్ తదితరులపై బీఆర్ఎస్ నాయకులు దాడి చేయడం శోచనీయమని అన్నారు. సీపీఎం ఎదుగుదలను చూసి ఓర్వలేని స్థానిక తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నన్నపునేని నరేందర్.. విచ్ఛిన్నకర శక్తులను చేరదీసి సీపీఎం నాయకుల మీదికి దాడికి ఉసిగొలుపుతున్నారని వాపోయారు. రానున్న ఎన్నికల్లో అలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు బాబు, ముక్కెర రామస్వామి, నాయకులు అరూరి కుమార్, అక్కెనపల్లి యాదగిరి, వలదాసు దుర్గయ్య, నాయకులు సాంబమూర్తి, జ్యోతిరత్నం, ఓదెలు, దాసు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్కా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

29న గోర్ బంజారా జాతీయ సమావేశాలు

నయీంనగర్: ఈనెల 29న హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో సాయంత్రం 4గంటల నుంచి జరగనున్న రాష్ట్రీయ ఘుమంతు జన్ జాతి మోర్చా, రాష్ట్రీయ గోర్ బంజారా క్రాంతి సంఘ్, మౌర్య క్రాంతి సంఘ్‌ల రెండవ జాతీయ సంయుక్త సమావేశాలను విజయవంతం చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) జాతీయ అధ్యక్షుడు దాస్‌రాం నాయక్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, రాష్ట్రీయ గోర్ బంజారా క్రాంతి సంఘ్ రాష్ట్ర ఇన్‌చార్జ్ డాక్టర్ నరేందర్ పవార్ కోరారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ ఈ సమావేశాలకు ఢిల్లీ నుంచి భారత ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షుడు వామన్ మేశ్రామ్ అధ్యక్షత వహిస్తారని, దేశంలోని 31 రాష్ట్రాలకు చెందిన 198 సంచార జాతుల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రెయిన్ కే కమిషన్, బికుడ్ ఆతే కమిషన్ చేసిన క్రిమినల్ ట్రైబ్స్ సిఫార్సులను అమలు చేయకపోవడంతో దేశంలో ఇంకా సంచార జాతులకు స్థిర నివాసం దొరకడం లేదని వాపోయారు. తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, ఉపాధ్యక్షుడు భద్రు నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనునాయక్, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు సాయం సత్యనారాయణ, తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు బుచ్చయ్య దొర పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

హాస్టళ్ల డిపాజిట్లు తగ్గించాలి



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలు పొంది హాస్టల్‌లో ప్రవేశాలు పొందుతున్న విద్యార్థులకు డిపాజిట్‌ను పెంచడం సరికాదని, దాన్ని తగ్గించాలని కేయూ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు సుదగాని మధుగౌడ్, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కేయూ హాస్టళ్ల డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకయ్యకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈసారి హాస్టళ్ల డిపాజిట్ రేట్లను రెట్టింపు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులపై అదనపు భారం పడుతోందని వాపోయారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ఖిలా వరంగల్: ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి సూచించారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మామునూరు టీఎస్ఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో అసిస్టెంట్ కమాండెంట్లు రాంబాబు, వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో హెల్మెట్ ధారణపై శుక్రవారం అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించి శివప్రసాద్ రెడ్డి మాట్లాడారు. శరీరంలో తల ఎంతో సున్నితమైందని, ఈక్రమంలో రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు కావడంతో చాలామంది మృతి చెందుతున్నారని వివరించారు. అనంతరం బెటాలియన్ ప్రాంగణం నుంచి పెన్షన్‌పురం, లక్ష్మీపురం మీదుగా మామునూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ఆవశ్యకతను వాహనదారులకు వివరించారు. కార్యక్రమంలో అధికారులు, ఆర్ఐ కార్తీక్, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న వేణుగోపాల్ రెడ్డి

ప్రశాంతంగా సీబీసీ ఎన్నికలు

కాశిబుగ్గ: వరంగల్ క్రిస్టియన్ కాలనీ సెంటినరీ బాప్టిస్టు చర్చి (సీబీసీ) నూతన పాలకవర్గ ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. శుక్రవారం ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5గంటల వరకు కొనసాగింది. మొత్తం 2,121 ఓట్లకు గాను 1,483మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పోలింగ్ అధికారులు తెలిపారు. శనివారం ఉదయం10 గంటల నుంచి ఓట్ల లెక్కింపు కొనసాగుతుందని చెప్పారు. చర్చి పాలకవర్గ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పీఆర్ సాల్మన్, పోలెపాక జాయ్ మనోజ్‌కుమార్, పోలెపాక మనోహర్, పోలెపాక రాజు, పోలెపాక ఆరోన్ పోటీ చేశారు. జనరల్ ఎన్నికలను తలపిస్తూ అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. గెలుపొందిన వారు చర్చి పాలకవర్గ సభ్యులుగా రెండేళ్లపాటు కొనసాగుతారు. మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఎస్సై రాజు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

ఎల్కతుర్తి: రైతుబంధును నిలిపి వేయాలని ఈసీకి ఫిర్యాదు చేసిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని హనుమకొండ–కరీంనగర్ ప్రధాన రహదారిపై ఆ పార్టీ అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, నాయకులు బోయినపల్లి దేవేందర్ రావు, కుర్ర సాంబమూర్తి, జడ్సన్, వినయ్‌గౌడ్, శ్రీకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- జెడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్

ఎల్కతుర్తి: ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే నాయకుడు సీఎం కేసీఆర్ ఒక్కరే అని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని హనుమకొండ జెడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కోపిస్టి, పాపిస్టి పార్టీలను ప్రజలు తరిమివేయాలన్నారు. ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్, బీజేపీకి లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నాయకుడు కేసీఆర్ అన్నారు. అభివృద్ధి కోసం చేపట్టిన ప్రతీ పనిని తప్పుడు ప్రచారాలు చేయడం ప్రతిపక్షాలకు అలవాటుగా మారిందన్నారు. మోసపూరిత మాటలు ప్రజలు నమ్మరని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధిక మెజారిటీతో గెలువడం ఖాయమన్నారు. అందులో హుస్నాబాద్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన వొడితెల సతీష్‌కుమార్ హ్యాట్రిక్ సాధిస్తారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పీటీసీ వంగ రవీందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారుపాటి మహేందర్‌రెడ్డి, నాయకులు అశోక్, లాజరస్, సదానందంతో పాటు ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్

'చల్లా'ను ఓడించి గుణపాఠం చెబుతాం

- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

పరకాల: అసెంబ్లీ ఎన్నికల్లో తనపై గెలిచే సత్తా ఏవరికీ లేదంటూ విర్రవీగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా ఓడించి గుణపాఠం చెబుతుందని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. ఓటుకు రూ.10వేలు ఇచ్చినా చల్లా ధర్మారెడ్డిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డితో కలసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో రెండు సార్లు ఓటమి పాలైన చల్లా ధర్మారెడ్డి మూడోసారి బీజేపీ మద్దతుతో గెలిచిన విషయం మరిచిపోవద్దని గుర్తు చేశారు. ఈ విషయాలన్నింటినీ మరిచిపోయి ధర్మారెడ్డి అధికార వ్యామోహంతో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తాను ఎమ్మెల్యే బరిలో ఉండకపోయినా బీజేపీ అభ్యర్థిని గెలిపించుకొని తీరుతానని స్పష్టం చేశారు. అనంతరం డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డ వంతెన టెక్నికల్ సిస్టం కారణంగానే కుంగిపోయి ఉండవచ్చని అధికారులు పేర్కొనగా బీఆర్ఎస్ నేతలు విద్రోహ చర్యలు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గురుప్రసాద్, రాష్ట్ర నాయకులు మేఘనాథ్, రాజవీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజభద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు నిరంజన్, విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు తిరుపతి, పట్టణ నాయకులు వెంకటస్వామి, సత్యనారాయణ, వీరస్వామి, భాస్కరాచారి, నారాయణదాసు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మొలుగూరి భిక్షపతి

మేడిగడ్డ ప్రాజెక్టులో నాణ్యతలేని పనులు

ఆత్మకూరు: మేడిగడ్డ ప్రాజెక్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేపట్టిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కాశీప్రసాద్‌రావు అన్నారు. మేడిగడ్డ వంతెన కుంగడం ప్రతిపక్షాల కుట్ర అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మండలంలోని అగ్రంపహాడ్‌లో సమ్మక్క–సారలమ్మలను దర్శించుకున్న అనంతరం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి బయ్య పైడి, శ్రావణ్‌కుమార్, నాయకులు మాడిశెట్టి రవీందర్, పూజారి సత్యనారాయణ, గట్టు వేణు, మాదాసి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

- అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాసరావు

శాయంపేట : మొక్కల పెంపకంతోనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం, తహరాపూర్, శాయంపేట గ్రామాల్లో గల నర్సరీలను శుక్రవారం ఆయన పరిశీలించారు. నర్సరీల్లో పూల, పండ్ల మొక్కలను పెంచాలన్నారు. మొక్కలు వాడిపోకుండా వాచర్‌తో నీటిని పట్టించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమం ద్వారా కోట్లాది మొక్కలను పెంచుతుందని, వాటిని సంరక్షించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. అలాగే మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, ఏపీఓ కీర్తిఅనిత, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.


మొక్కలను పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్న కాంగ్రెస్

- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి


ధర్మసాగర్ : మాట్లాడుతున్న కడియం శ్రీహరి


వేలేరు : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ధర్మసాగర్: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను నిలుపుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం సిగ్గుచేటని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని జానకీపురం, క్యాతంపల్లి, కేశవనగర్ గ్రామాల్లో శుక్రవారం ఆ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో పల్లెలు పచ్చగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, వ్యవసాయాన్ని పండుగ చేయాలని సీఎం కేసీఆర్ ఆలోచనతో సాగు నీటి ప్రాజెక్టులు నిర్మించి సాగు నీరందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ఆదుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజల ముందుకు వస్తుందని, అసలు ఆ పార్టీకే గ్యారెంటీ లేదన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించే పార్టీలను నమ్మవద్దని ప్రజలను కోరారు. నియోజకవర్గ ప్రజలు మరొక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పిట్టల శ్రీలత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కురుసపల్లి నవ్య, పిన్నపురెడ్డి అవనిజరెడ్డి, మునిగాల శోభ, పెసరు రమేష్, మునిగెల రాజు, నాయకులు చాడ నర్సింహారెడ్డి, పిన్నపురెడ్డి విప్లవ్‌కుమార్‌రెడ్డి, పెరుమాండ్ల మహేందర్, రమేష్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం..

వేలేరు : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి మద్దతుగా ఆపార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. క్లస్టర్-1 పరిధిలోని లోక్యతండా గ్రామపంచాయతీలోని తండాల్లో సర్పంచ్ అనురాధ లింగం, నాయకులు ఇంటింటా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.